

గజ్వేల్: ప్రజ్ఞాపూర్‌లో విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం అందజేసిన అనంతరం మొక్కలు నాటిన హరితసేన నాయకులు



సిద్దిపేట: ప్రభుత్వ దవాఖాన వద్ద కేక్ కట్ చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు





సిద్దిపేట: ప్రభుత్వ దవాఖాన వద్ద, పాత బస్టాండ్ అన్నదానం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



సిద్దిపేట: ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద కేక్ కట్ చేస్తున్న నాయకులు, కార్యాలయ సిబ్బంది



సిద్దిపేట: వెంకటేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



సిద్దిపేట: సీఎస్‌ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



సిద్దిపేట: కాళ్లకుంట కాలనీలో కేక్ కట్ చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



సిద్దిపేట: దర్గాలో చాదర్ సమర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



సిద్దిపేట: సీఎస్‌ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



సిద్దిపేట: క్రికెట్ స్టేడియంలో కేక్ కట్ చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## ఈనెల 20 వరకు రెవెన్యూ సదస్సులు

- కలెక్టర్ మనుచౌదరి

సిద్దిపేట అర్బన్, జూన్ 3 : రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన భూభారతి చట్టంతో పాటు పోర్టల్‌తో భూ సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. మంగళవారం సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాలలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భూసమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసమే భూభారతి చట్టాన్ని తెచ్చిందన్నారు. జూన్ 20వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు జరుగుతాయని తెలిపారు. సదసుల్లో రెవెన్యూ అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి, వెంటనే రసీదు ఇవ్వాలని ఆదేశించారు. సకాలంలో సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహశీల్దార్ హరికిరణ్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



పొన్నాలలో దరఖాస్తుల స్వీకరణను పరిశీలిస్తున్న కలెక్టర్ మనుచౌదరి

## రేణుకా ఎల్లమ్మ సన్నిధిలో భక్తుల సందడి

హుస్నాబాద్ టౌన్, జూన్ 3: హుస్నాబాద్ శ్రీరేణుకా ఎల్లమ్మ సన్నిధిలో మంగళవారం భక్తజనం సందడి కనిపించింది. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో అమ్మవారి దర్శనానికి తరలివచ్చారు. దర్శనానికి గంటల తరబడి సమయం పట్టింది. అమ్మవారికి పట్నం, ఒడిబియ్యం, బోనాలతో మొక్కులు సమర్పించారు. హుస్నాబాద్ మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు. వారిని ఆలయ ఈవో కిషన్‌రావు సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు.



ఆకుల రజితవెంకన్న దంపతులను సన్మానిస్తున్న ఈవో కిషన్‌రావు

## ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి

హుస్నాబాద్ టౌన్, జూన్ 3: పారిశుధ్య కార్మికులు తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్ టి. మల్లికార్జున్‌గౌడ్ సూచించారు. 100 రోజుల కార్యాచరణలో భాగంగా మంగళవారం ప్రభుత్వ దవాఖానలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. చెత్త సేకరణ, మురుగు కాల్వల నిర్వహణలో పాల్గొనే కార్మికులు ఎప్పటికప్పుడు వైద్యుల సూచనలను పాటించాలన్నారు. కార్యక్రమంలో దవాఖాన సూపరింటెండెంట్ రమేశ్‌రెడ్డి, వైద్యులు రవికాంత్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాల ఎల్లం, ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ రవికుమార్, జవాన్ సారయ్య పాల్గొన్నారు.



హుస్నాబాద్‌లో దవాఖానలో వైద్య పరీక్షలను పరిశీలిస్తున్న కమిషనర్



మర్కూక్: విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం అందజేస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి



చిన్నకోడూరు: హరీశ్‌రావు పుట్టినరోజు వేడుకల్లో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు

# నిరంతర శ్రామికుడు హరీశ్‌రావు

- హరీశ్‌రావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలి
- బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణ శర్మ
- చిన్నకోడూరులో ఘనంగా పుట్టినరోజు వేడుకలు

చిన్నకోడూరు, జూన్ 3: నిరంతర శ్రామికుడు, ప్రజాసేవలో ఉండే ఆరడుగుల బుల్లెట్టు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి పేదలకు సేవలు అందించాలని బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణ శర్మ అన్నారు. హరీశ్‌రావు పుట్టినరోజు సందర్భంగా మంగళవారం చిన్నకోడూరులోని షేర్‌పల్లి ఆంజనేయస్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అంబేద్కర్ సర్కిల్ వద్ద కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించుకున్నారు. చెర్లఅంకిరెడ్డిపల్లిలోని వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఇబ్రహీంనగర్‌లో కేక్ కట్ చేసి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ మాట్లాడుతూ.. ప్రజా నాయకుడు ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. రంగనాయక స్వామి ఆశీస్సులు ఆయనకు ఎల్లవేళలా ఉండాలన్నారు. బీఆర్‌ఎస్ పార్టీకి హరీశ్‌రావు ఒక గొప్ప నాయకుడు అని, కేసీఆర్ ఆదేశాలను తూచా తప్పక పాటించే నికార్సనైన నాయకుడు హరీశ్‌రావు అన్నారు. ఎప్పుడూ ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సంక్షేమాన్ని కాంక్షిస్తూ, ఉమ్మడి జిల్లా అభివృద్ధికి, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి హరీశ్‌రావు చేస్తున్న కృషి అమోఘమన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు జిల్లాలోని బీడు భూముల్లో పారడంలో హరీశ్‌రావు కృషి ఎంతో ఉందని రాధాకృష్ణ శర్మ పేర్కొన్నారు. ఇంకా ప్రజాసేవలో నిమగ్నం కావాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాణిక్యరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాపయ్య, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు, సొసైటీ చైర్మన్లు కనకరాజు, సదానందం గౌడ్, నాయకులు ఏమిరెడ్డి భూమి రెడ్డి, మేడికాయల వెంకటేశం, పోచబోయిన శ్రీహరి యాదవ్, ఇట్టబోయిన శ్రీనివాస్, జంగిటి శ్రీనివాస్, ఉమేష్ చంద్ర, అనే గ్రామాల మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### హుస్నాబాద్‌లో..

హుస్నాబాద్ టౌన్, జూన్ 3: మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పుట్టినరోజు వేడుకలు మంగళవారం హుస్నాబాద్ బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్‌చేసి, పేదలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎడబోయిన తిరుపతిరెడ్డి, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ అన్వర్, మునిసిపల్ మాజీ వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత, బీఆర్‌ఎస్ నాయకులు వాల సుప్రజనవీన్‌రావు, కొంకట నళినిదేవి రవీందర్, బొజ్జ హరీశ్, ఎండి. అయూబ్, బోజు రవీందర్, గందె చిరంజీవి, కాపర్తి సాగర్, బత్తుల జగ్జీవన్, గద్దెల రమేశ్, భూపతిరెడ్డి, గడ్డం సదానందం, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



మర్కూక్‌లో 53కిలోల కేక్‌కట్ చేస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి, మర్కూక్ కరుణాకర్‌రెడ్డి

### బెజ్జంకిలో..

బెజ్జంకి, జూన్ 3: బెజ్జంకిలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పుట్టినరోజు వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, పటాకులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. తోటపల్లిలోని చెన్నకేశవ స్వామి ఆలయంలో బోయినిపల్లి శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి, మొక్కలు నాటి, కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, నాయకులు లక్ష్మణ్, శ్రీనివాస్‌గుప్తా, గౌతంరావు, తిరుపతి, మహేందర్‌రెడ్డి, రాజయ్య, సత్యనారయణరెడ్డి, మల్లేశం, నరేశ్, తిరుపతిరెడ్డి, రామలింగారెడ్డి, రాజేశం, లక్ష్మారెడ్డి, స్వామి, బాలనర్సు, దేవయ్య, రమేశ్, శేఖర్‌బాబు, రవి, మోహన్, శంకర్ పాల్గొన్నారు.

### కోహెడలో..

కోహెడ జూన్ 3: సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు జన్మదినం పురస్కరించుకొని సోమవారం రాత్రి మండల బీఆర్‌ఎస్ నాయకులు గవ్వ వంశీధర్‌రెడ్డి, తడ్కల రాజిరెడ్డి, పిడిశెట్టి రాజులు శుభాకాంక్షలు తెలిపారు. శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలు అందజేశారు.



చిన్నకోడూరు: చెర్లఅంకిరెడ్డిపల్లిలో వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



చిన్నకోడూరు: ఇబ్రహీంనగర్‌లో వేడుకలు నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు



చిన్నకోడూరు: ఇబ్రహీంనగర్‌లో అన్నదానం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు



హుస్నాబాద్‌టౌన్: బీఆర్‌ఎస్ కార్యాలయంలో కేక్‌కట్ చేస్తున్న మాజీ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న తదితరులు



బెజ్జంకి: బెజ్జంకిలో కేక్ కట్ చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



బెజ్జంకి: తోటపల్లిలో ప్రత్యేక పూజలు చేస్తున్న నాయకులు



కొండపాక : కొండపాకలో కేక్‌ను కట్ చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



చిన్నకోడూరులో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు





నారాయణరావుపేట: గుర్రాలగొందిలో సంబురాలు నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



సిద్దిపేట టౌన్: సంతోషిమాత ఆలయంలో పూజలు చేస్తున్న బీఆర్‌ఎస్ నేతలు




సిద్దిపేట టౌన్: బొర్ర పెరుమాళ్ల ఆలయం వద్ద అన్నదానం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



కోహెడ: హరీశ్‌రావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న కోహెడ మండల నాయకులు



జగదేవపూర్‌లో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకొంటున్న బీఆర్‌ఎస్ నాయకులు




జగదేవపూర్: ఎల్లమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



జగదేవపూర్: వంట సామగ్రి అందిస్తున్న మాజీ ఎంపీటీసీ కవితశ్రీనివాస్‌రెడ్డి



నంగునూరు: కోనాయిపల్లి వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



నంగునూరు: రాజగోపాల్‌పేట పీహెచ్‌సీలో రక్తదానం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



సిద్దిపేట: ప్రభుత్వ దవాఖానలో పండ్లు పంపిణీ చేస్తున్న పట్టణ బీఆర్‌ఎస్ నాయకులు



సిద్దిపేట: రాఘవాపూర్‌లో విద్యార్థులకు ప్లేట్లను పంపిణీ చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## విద్యార్థులకు నగదు ప్రోత్సాహం

గజ్వేల్, జూన్ 3: మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు పుట్టినరోజు సందర్భంగా గ్రీన్ ఇండియా చాలెంజ్, హరితసేన ఆధ్వర్యంలో ప్రజ్ఞాపూర్ బాలికల, బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం పదో తరగతి టాపర్లకు నగదు ప్రోత్సాహకాన్ని హరితసేన రాష్ట్ర కోఆర్డినేటర్ గుర్రెపల్లి సతీష్, జిల్లా ఇన్‌చార్జి చెప్యాల రాజేశ్వర్‌రావు అందజేశారు. అనంతరం మొక్కలు నాటించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి అనిల్, మహేష్, ఎల్లేషం, లోకేష్‌రెడ్డి, కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### హరీశ్‌రావు పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు రూ. 3వేల చొప్పున నగదు ప్రోత్సాహం

మర్కూక్, జూన్ 3: మాజీమంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు 53వ పుట్టినరోజు సందర్భంగా పదో తరగతి టాపర్లు 24మందికి నగదు ప్రోత్సాహాన్ని బీఆర్‌ఎస్ మర్కూక్ మండల అధ్యక్షుడు మర్కూక్ కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం అందజేశారు. మర్కూక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 24మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.3వేల చొప్పున రూ.72వేల నగదును గజ్వేల్ బీఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి చేతుల మీదుగా అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

### 53కిలోల కేక్ కట్ చేసిన వంటేరు ప్రతాప్‌రెడ్డి..

మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు 53వ పుట్టినరోజు సందర్భంగా మర్కూక్ మండల కేంద్రంలో 53కిలోల కేక్‌ను బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మర్కూక్ కరుణాకర్‌రెడ్డిల చేతుల మీదుగా కట్ చేసి సంబురాలు జరుపుకొన్నారు. ఈ వేడుకల్లో ఏఎంసీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మాజీ ఎంపీపీ పాండుగౌడ్, నాయకులు రామచంద్రం, కృష్ణాయాదవ్, బాల్‌రెడ్డి, మ్యాకల కనకయ్య, అచ్చంగారి భాస్కర్, సంతోష్‌రెడ్డి, బాల్‌రాజు, మహేష్, మాధవరెడ్డి, పత్తి బాబు, రాజిరెడ్డి, లక్కాకుల నరేష్, లక్ష్మణ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రుసుం కడితేనే వైకుంఠరథం

హుస్నాబాద్ టౌన్, జూన్ 3: కడసారి వీడ్కోలు పలికేందుకు పాడేమోసేవారు కరువవుతున్నారు. ఇలాంటి వారికోసం బీఆర్‌ఎస్ ప్రభుత్వం మున్సిపాలిటీలకు వైకుంఠ రథాలను అందుబాటులో తెచ్చింది. హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయానికి అప్పటి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ ఏసీడీపీ నిధుల నుంచి వైకుంఠరథం మంజూరు చేయించారు. పట్టణంలోఎవరు మరణించినా చివరిసారి వీడ్కోలు పలికేందుకు వైకుంఠరథాన్ని ఉచితంగానే ఇచ్చేవారు. కొన్ని రోజులుగా మున్సిపల్‌కు ఆదాయం రావడం లేదనే కారణంతో అధికారులు వైకుంఠరథం వినియోగానికి రూ.500 ఫీజు చెల్లిస్తే తప్ప వాహనం ఇవ్వబోమని స్పష్టం చేస్తున్నారు. ఉన్నవారు, లేనివారు అనే భావన లేకుండా రుసుం చెల్లించాల్సిందేనని అధికారులు పేర్కొంటున్నారు. దీంతో పట్టణవాసులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## సమస్యలు పరిష్కరించాలి

చేర్యాల, జూన్ 3: విద్యా సంవత్సరం ప్రారంభంలోగా సర్కారు బడుల్లో సమస్యలు పరిష్కరించాలని చేర్యాల ఎంఈవోకు ఏఐఎస్‌ఎఫ్ నాయకులు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్‌ఎఫ్ మండల కార్యదర్శి యాసిన్ మాట్లాడుతూ.. వారం రోజుల్లోగా విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలన్నారు. స్కూల్ యూనిఫామ్స్, కంప్యూటర్ ల్యాబ్‌లు, తాగునీరు వసతి, మూత్రశాలల నిర్మాణం, అదనపు తరగతి గదులు నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. బోధన, బోధనేతర సిబ్బంది, స్కావెంజర్స్‌ను నియమించాలన్నారు.

## వైద్య శిబిరం విజయవంతం

చేర్యాల, జూన్ 3: మండలంలోని వీరన్నపేటలో మంగళవారం ఆర్‌వీఎం దవాఖాన ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 500 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి రూ.20వేల విలువైన మందులు ఉచితంగా అందించారు. తాము నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు కోరారు.

## జీరో బిల్లు జారీ



స్వామికి విద్యుత్ అధికారులు అందజేసిన జీరో బిల్లు రసీదు

మిరుదొడ్డి, జూన్ 3: గృహలక్ష్మి పథకం కింద జీరో బిల్లు రావాల్సి ఉండగా, వచ్చిన బిల్లును చూసి విద్యుత్ వినియోగదారుడు షాక్‌య్యాడు అనే వార్త మంగళవారం 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితమైంది. ఈ వార్తకు స్పందన విద్యుత్ అధికారులు రీడింగ్ మిషన్‌లో సాకేతిక లోపం రావడంతో బిల్లు రూ.57,405 వచ్చిందన్నారు. ఆ బిల్లును తొలిగించి జీరో బిల్లు రసీదును అందజేశారు. జీరో బిల్లు రావడంతో పూస స్వామి అనే రైతు ఊపిరి పీల్చుకొని సంతోషంగా నమస్తే తెలంగాణకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ భూమిని, కుంటను రక్షించాలి



తహసీల్ కార్యాలయంలో సిబ్బందికి వినతి పత్రం అందజేస్తున్న గ్రామస్తులు

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), జూన్ 3: కబ్జాకు గురైన వంజరి కుంటను, ప్రభుత్వ భూములను రక్షించాలని మోతె మాజీ సర్పంచ్ కాలేరు శ్రీనివాస్, గ్రామస్తులు మంగళవారం అక్బర్‌పేట-భూంపల్లి తహసీల్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కాలేరు శ్రీనివాస్, రైతులు మాట్లాడుతూ.. కొందరు రియల్ వ్యాపారులు మోతెలోని వంజరి కుంటను, ప్రభుత్వ భూములను కబ్జా చేసి రైతులకు ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఆర్థికసాయం అందజేత



ఆర్థిక సాయం అందజేస్తున్న రాజేందర్‌రెడ్డి

కొమురవెల్లి, జూన్ 3: నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటానని బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు, బీఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్‌రెడ్డి అన్నాడు. మండలంలోని లెనిన్‌నగర్‌లో మృతిచెందిన చిన్న నర్సయ్య కుటుంబాన్ని మంగళవారం పరామర్శించిన అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ 5వేలు ఆర్థిక సాయం అందజేశాడు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు దాసరి మచ్చేందర్, గజ్జె వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

## సదస్సులను వినియోగించుకోవాలి

బెజ్జంకి, జూన్ 3: ప్రభుత్వం చేపడుతున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ చంద్రశేఖర్ కోరారు. మంగళవారం ముత్తన్నపేట, తిమ్మాయ్యపల్లిలో సదస్సులు నిర్వహించారు. ముత్తన్నపేటలో 50, తిమ్మాయ్యపల్లిలో 12 దరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు. డీటీ గోపాల్, ఆర్ఐ సంతోష్, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.